నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,20 ఆగస్టు 2024

ఒరిస్సా సీఎంతో ఎమ్మెల్యే బొలిశెట్టి భేటీ

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: ఒరిస్సా సిఎం మోహన్ చరణ్ మర్యాదపూర్వకంగాకలిసినతాడేపల్లిగూడెంఎమ్మెల్యే బొలిశెట్టిశ్రీనివాస్ కలుసుకున్నారు.సిఎం నివాసంలో సోమవారం కలిశారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ తోపాటు పాలూరి వెంకటేశ్వర తదితరులు ఉన్నారు.

ఐటీడీఏ పీవోగా జెసి ధాత్రి రెడ్డి బాధ్యతలు స్వీకారం

బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ : కోట రామచంద్రపురం ఐటీడీఏ పీవోగా పి దాత్రి రెడ్డి సోమవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్‌తో పాటు ఐటీడీఏ పీవోగా ప్రభుత్వం పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ పిఓగా పనిచేసిన పనిచేసిన మల్లవరపు సూర్య తేజ నెల్లూరు బదిలీ పై వెళ్లారు. కోట రామచంద్రపురం ఐటిడిఎపిఓగా ప్రభుత్వం హరితను నియమించగా ఆమె బాధ్యతలు స్వీకరిం చకపోవడంతో ఆమెను అనంతపురం జిల్లాకు బదిలీ చేశారు. ఐటీడీఏ పీవో పోస్ట్ ఖాళీగా ఉండటంతో ప్రభుత్వం జిల్లా జాయింట్ కలెక్టర్ దాత్రి రెడ్డికి ఐటీడీఏ పీవోగా పూర్తి బాధ్యతలు అప్పగించారు.

గొర్రెలు, మేకల పెంపకందార్ల సంక్షేమానికి కృషి

- చంద్రబాబు,పవన్,లోకేష్ త్రిమూర్తుల సారధ్యంలో అభివృద్ధి

- రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార మంత్రి కొలుసు పార్థసారథి

అగిరిపల్లి,మేజర్‌న్యూస్: గొర్రెలు, మేకల పెంపకందార్ల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు.అగిరిపల్లి మండలం చినఆగిరిపల్లి గొల్ల గూడెంలో సోమవారం గొర్రెలు,మేకల పెంపకం దార్ల అవగాహన సదస్సును మంత్రి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు.ఈసందర్భంగా గొర్రెలు ,మేకలకు వాక్సిన్ అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ యాదవులలో 10నుండి15శాతం మంది మాత్రమే గొర్రెల కాపరులుగా,కల్లుగీత కార్మికులలో 10శాతం మాత్రమే ఆ వృత్తులలోఉంటున్నారని, అటువంటి వారి ఆర్థికాభివృద్ధికి రుణాలిస్తే,దాని ద్వారా వారు అభివృద్ధి చెందుతారన్నారు.ఆకులాలలో చదువుకున్నవారుసంతోషపడతారన్నారు .గ్రామీణాభి వృద్ధికి ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, రాష్ట్ర మంత్రినారాలోకేష్,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు త్రిమూర్తుల నాయకత్వంలో తప్పకుండా బలహీన వర్గాలు, దళితులకు మేలు జరుగుతుందని భరోసాను ఇస్తున్నానని మంత్రి పార్థసారథి చెప్పారు. గొర్రెల కాపరులు బ్యాంకుల దగ్గరకు వెళ్లి ప్రభుత్వం కల్పిస్తున్న రుణాలు కోసం ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలని హితవుపలికారు.ఈకార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ టీడీపీ బిసి సెల్ అధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాసరావు,పలు గ్రామ సర్పంచ్‌లు నక్కనబోయిన వేణు, దొడ్డపాటి ఏసుపాదం,చిట్నేని శేషగిరిరావు,తోటకూర సాంబ శివరావు, పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డా.జి.నెహ్రూ బాబు,డిడి ఎన్.చంద్రశేఖర్,గొర్రెల, మేకలపెంపకందార్ల రాష్ట్ర అధ్యక్షులు దుద్దుకూరి వెంకట కృష్ణ, పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు ఏడి ఎం.వెంకటేశ్వరరావు, బి.లక్ష్మీ నారాయణ, ఏం రామారావు,సుచరిత, పలువురు వెటర్నరీ అసిస్టెంట్లు, సంఘ నాయకులూ, ప్రజాప్రతినిధులు,టీడీపీనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

యువత ఉన్నత చదువులు చదవాలి ..

దేశానికి,రాష్ట్రానికి మంచి సేవలు

మంత్రి నిమ్మల ఆకాంక్ష

పాలకొల్లు,మేజర్‌న్యూస్: కోకో నట్ మర్చంట్ ప్రభుత్వ జూనియర్ మహిళా కళాశాల ఇంటర్ మీడియట్ ఉచిత పాఠ్య పుస్త కాలు,నోటు బుక్కులు,బాగ్స్ 260 మంది విద్యార్థినులకు మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి, విద్యాశాఖను ప్రక్షాళన చేసి కార్పోరేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలు తీర్చిదిద్దుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు. నేను నరసాపురం వైయన్ కళాశాలలో 10ఏళ్ళు అధ్యాపకుడిగా పని చేశానని, విద్య గురించి నాకు పూర్తి అవగాహన ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలోగంజాయి, మత్తు పదార్థాలను ప్రోత్సహించి యువత భవిష్యత్తును నిర్వీర్యం చేశారన్నారు.గంజాయి, మత్తు పదార్థాలుపై ఎన్డీఏ ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు బంగారు ఉషారాణి, కళాశాల ప్రిన్సిపాల్ బి.అప్పారావు, వాసవి, రోటరీక్లబ్ సభ్యులు, మాజీ సభ్యులు, నాయకులు జీవి,పెచ్చేటి బాబు,మామిడి శెట్టి పెద్దిరాజు, ఉన్నమట్ల కబర్ది,జక్కంపూడికుమార్,కర్నేని రోజారమణి, కర్నేనిగౌరు నాయుడు,గొట్టుముక్కల సూర్య నారాయణ రాజు,అరిమిల్లి చిన్ని,మహమ్మద్ జాని,చిట్టూరి సీతా రామాంజనేయులు, పీతల శ్రీనివాస్,అద్దేపల్లి కుటుంబ సభ్యులు,బంధువులు, అభిమానులు, కళాశాల పాలకవర్గం సభ్యులు,అధ్యాపకు లు, విద్యార్థినులు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్న వెంకన్న ఆలయానికి వెండి పళ్లెం బహుకరణ

ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి విజయవాడ పోరంకి చెందిన ఉయ్యూరు ప్రియాంక 1కేజీ480గ్రాములు వెండి పళ్లెంఆలయఅధికారులకు అందజేశారు. దాతకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి బహుకరణ పత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు.ఈ క్రమంలో ఏఈఓ వాసు, సూపర్డెంట్ రమణ రాజు ఉన్నారు.

దివ్యాంగుల వికాశానికి దాతలు సహాయపడాలి

అగిరిపల్లి,మేజర్‌న్యూస్:వివిధకారణాలవలనశరీరంలో అవయవాలు కోల్పోయిన వారికి దాతలు అండగానిలవాలని హీల్ సంస్థ ఫెసిలిటీస్ డైరెక్టర్ టి.భాస్కర్ అన్నారు. మండలంలోని తోటపల్లిలో గల హీల్‌కృత్రిమ అవయవ కేంద్రంలో ఎన్టీఆర్ జిల్లా నందిగామకు చెందిన గరికపాటి రాజేశ్వరికి సంస్థ కార్యదర్శి తాతినేని లక్ష్మిచేతుల మీదుగా సోమవారం కృత్రిమకాలునుఅందచేశారు. ఈసందర్భము గా అయన మాట్లాడుతూ పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం, ఏదైనా కుటుంబ వేడుక లేదా ఎవరి జ్ఞాపర్థముగా నైనా మరొకరికి పునర్జీవం కలిగించ వచ్చాన్నారు. కృత్రిమ కాళ్ళ కొరకు ఇప్పటికి 92 దరఖాస్థుదారులు వేచి వున్న జాబితాలో ఉన్నారన్నారు. కృత్రిమ కాళ్ళవితరణ చేయాలను కునేవారు 897852889 లేదా 9398388612లో గానీ సంప్రదించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో హీల్ సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్, సీనియర్ టెక్నీషియన్ కె.చిన్నా,హీల్ కృత్రిమ అవయవ కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి బోజనం చేసిన ఎమ్మెల్యే నాయకర్

నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్ : మండలంలోని సీతారామాపురం జిల్లా పరిషత్ ప్రాధమిక ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మధ్యాహ్నం బోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంఇచ్చినమెనూ ప్రకారం ప్రతిరోజు నాణ్యతతో కూడిన ఆహారం అందించాలని,ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన సహించేది లేదనిఅన్నారు.స్కూల్‌యాజమాన్యానికిగాని, విద్యార్థులకు గాని ఎటువంటి సమస్యలు ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సత్వరచర్యలు తీసుకుంటామన్నారు.గత ప్రభుత్వంలో నాడు నేడులో కట్టిన బాత్‌రూమ్‌లకి ఒక సంవత్సరం నుండి తలుపులు లేకుండా వాడిక లేకుండా వుండటంచూసి తక్షణం వాటినిమహిళా విద్యార్థుల కోసం పూర్తి చేయాలని అధికారులనుఆదేశించారు .ఈ కార్యక్రమం లో బందెల రవీంద్ర వలవల నాని నిప్పులేటి తారక రామారావు వట్టిప్రోలు సతీష్ ఇంటి మురళి బెల్లంకొండ నాయుడు,మందపల్లి రాజు కైలా మణి అడబాల బాబు, పెనుగొండశ్రీను,బన్నీ, కొప్పాడ శేఖర్,వలవలకుమార్,ఆకన సుబ్రమణ్యం, మైలబత్తుల శాంతి, కొండేటి చంటి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చూపిన జిల్లా కలెక్టర్

- రైల్వేస్టేషన్లో నిరాశ్రయులను స్వగ్రామం చేరేందుకు ఏర్పాట్లు

ఏలూరు,మేజర్‌న్యూస్: వాచ్‌మెన్ ఉద్యోగం కోసం సుదూర ప్రాంతం నుండి ఏలూరు రైల్వే స్టేషన్‌కు వచ్చి సంబంధిత వ్యక్తుల ఆచూకీ తెలియకపోవడంతో ఒక కుటుంబం నిరాశ్రయులుగా మిగిలింది. గత నాలుగు రోజులుగా ఏలూరు రైల్వేస్టేషన్లో నిరాశ్రయులుగా ఉన్న ఆ కుటుంబం సోమవారంప్రజాపరిష్కార వ్యవస్థ (మీకోసం) కార్యక్రమానికి వచ్చి తమ గోడుని జిల్లా కలెక్టరు కె.వెట్రీసెల్వికు విన్నవించుకున్నారు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ ఆ కుటుంబ పెద్ద కర్రెగొర్ల నాగేశ్వరరావు చెప్పిన సమస్యను విని వాచ్‌మెన్ ఉద్యోగం కోసం ఒక వ్యక్తి చెప్పిన మాట వినివిశాఖపట్నం జిల్లా, గంపరాయి నుంచి ఏలూరు తన కుటుంబం వచ్చిందని తీరా ఏలూరు రైల్వే స్టేషన్‌కు వచ్చాక తమను రమ్మన్న వ్యక్తి ఆచూకీ లేకపోవడంతో గత నాలుగు రోజులుగా దిక్కుతోచని పరిస్థితుల్లో వున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కుటుంబం కోరిన విధంగా వారిని ఆదుకుని మానవత్వం చాటుకున్నారు.వారిస్వగ్రామంచేరేందుకు ఆర్టీసీ అధికారుల తో మాట్లాడి ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు.వారిదుస్థితిని గమనిం చిన కలెక్టర్ వన్‌స్టాప్ సెంటర్ ద్వారా నూతన వస్త్రాలు ఏర్పాటు చేయాలని ఐసిడిఎస్ అధికారులనుఆదేశించారు.అదేవిధంగా ఆ కుటుంబానికి భోజన ఏర్పాట్లు కల్పించి కొంత నగదు సహాయం అందజేయాలని డిఆర్డిఏ పీడి ఆర్.విజయరాజును ఆదేశించడంతో వారు సంబంధిత కుటుంబానికి తగు ఏర్పాట్లు చేశారు. ఆర్‌టిసి, రవాణా శాఖ వారు రూ.3 వేల నగదు అందజెశారు. దీంతో ఆ కుటుంబం రోడ్డును పడకుండా స్వగ్రామం చేరేందుకు మార్గం సుగమం అవడంతో ఆ కుటుంబం జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి వారికి కృతజ్ఞతలు తెలిపారు. దీనిపై జిల్లా అధికారులందరూ కూడా జిల్లా కలెక్టర్ తీసున్న చర్యలకు అభినందనలు తెలిపారు.

1 నుండి బిజెపి సభ్యత్వ నమోదు విజయవంతం చేయండి

- గారపాటి చౌదరి, ఎమ్మెల్యే డాక్టర్ కామినేని

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరు జిల్లా బిజెపి కార్యాలయంలో జిల్లా బిజెపి కోర్ కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ అధ్యక్షతన సోమవారం సాయంత్రం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్రప్రధానకార్యదర్శి గారపాటి సీతా రామాంజనేయచౌదరి,కైకలూరు ఎమ్మెల్యేకామినేని శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గారపాటి చౌదరి మాట్లాడుతూ సెప్టెంబర్1నుండి బీజేపీసభ్యత్వనమోదుకార్యక్రమం మొదలవుతుందని, ఏలూరు జిల్లా సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే ముందంజలో ఉండాలని అన్నారు. జిల్లా సభ్యత్వ ప్రముఖ్‌గా శరణాల మాలతి రాణి,మరో ముగ్గురిని సహ ప్రముఖ్ గా నియమించడం జరిగిందని, ఈనెల 22న ఏలూరులో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నామని జిల్లా అధ్యక్షులు విక్రమ కిషోర్ అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జ్ నరేంద్ర ప్రకాష్, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు బి.నిర్మలకిషోర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. కృష్ణ ప్రసాద్,కొరెళ్ళజ్యోతి సుధాకర్‌కృష్ణ, బి.వెంకటలక్ష్మి, ఇందుకూరి చక్రవర్తి వర్మ, ఉంగుటూరు నియోజకవర్గ కన్వీనర్ శరణాల మాలతీ రాణి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కోటప్రోలు కృష్ణ, నడపన దాన భాస్కర్, నగరపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ముదునూరికి రాఖీలు కట్టిన ప్రజా ప్రతినిధులు

నర్సాపురం,మేజర్‌న్యూస్: రాఖీ పండుగ సందర్భంగా సోమవారం వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముదునూరి ప్రసాదరాజు కు పలువురు ప్రజాప్రతినిధులు, వైసీపీ మహిళా నాయకులు రాఖీలు కట్టారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ఈ పండుగ ప్రత్యేకత నిలుస్తుందని ప్రసాద రాజు అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ,ఎంపీపీ మైలా బత్తుల సోనీ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కామన నాగిని, పలువురు కౌన్సిలర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వ్యాపారానికి నమ్మకమే పెట్టుబడి

- వాణి కోఆపరేటివ్ బ్యాంక్‌ను ప్రారంభించిన మంత్రి నిమ్మల

నర్సాపురం,మేజర్‌న్యూస్:వ్యాపారానికినమ్మకమేపెట్టుబడి అని,బ్యాంకింగ్ వ్యాపారానికి ఇది మరింత ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవానరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మలరామానాయుడు అన్నారు.సోమవారం పట్టణంలోనిస్టీమర్ రోడ్ ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్ ఎదురుగానూతనంగా ఏర్పాటు చేసినవాణి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్‌ను మంత్రిరామానాయుడు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం జిల్లాలో తణుకులో ప్రారంభమైన వాణి బ్యాంకు జిల్లాలోని శాకోప శాఖలుగా విస్తరించడం అభినందనీయమన్నారు. ఖాతాదారుల మన్నలను ఇదేవిధంగా పొందుతూమరింత ముందుకు సాగాలని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు కౌంటర్ ను,మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు క్యాష్ కౌంటర్ ను, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ మేనేజర్ రూమును, విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావులాకర్స్ ను,ది ఇనీసు పేట కోపరేటివ్ అర్బన్ బ్యాంకుచైర్మన్‌కోళ్లఅచ్యుతరామారావు ప్రారంభిం చారు. మొదటి డిపాజిట్‌ను ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ గుడివాడ సాయి రాధాకృష్ణ చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ ఆకులబాబు, కేజీఆర్‌ఎల్‌కాలేజీ అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, బ్యాంక్ అధ్యక్షులు మంత్రి రావు వెంకటరత్నం,సీఈవో కర్రి సన్యాసి రావు,వైన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సి సత్యనారాయణ రావు,సహకార శాఖ అధికారులు ఎం నాగరాజు, కే వెంకటేశ్వరరావు, తాడేపల్లిగూడెం,నర్సాపురం బ్రాంచ్ మేనేజర్లు ఆళ్లశ్రీనివాస్, ఎన్.శివ నాగరాజు ,ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ విద్యార్థి ఆర్జి పది నిమిషాల్లో పరిష్కారం

- కోరిన వెంటనే డయాస్పె ప్లేయర్ అందించిన జిల్లా కలెక్టర్

ఏలూరు,మేజర్‌న్యూస్: విభిన్న ప్రతిభావంతుడైన ఆంధ విద్యార్థి కోరిన వెంటనే డయాస్పె ప్లేయర్‌ని పది నిమిషాలలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అందజేశారు. ఏలూరు కంద్రికగూడెంకు చెందిన 17సంవత్సరాల వయసు గలకందుల మిలన్ శ్యాం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. మీకోసం కార్యక్రమంలో సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ వారినికలిసి తన విద్యాభ్యాసం కోసం డయాస్పె ప్లేయర్ అవసరమని అర్జీ అందజేశాడు. వెంటనే జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి స్పందించి విభిన్న ప్రతిభావంతుల శాఖ అధికారులతో మాట్లాడి ప్లేయర్ ను తెప్పించారు. 10 నిమిషాల్లో ఆ ప్లేయర్ ను శ్యాం కు అందజేసి సమస్య పరిష్కరించారు. క్లాస్ రూం లో బోర్డుపై చెప్పిన విషయాన్ని రికార్డ్ చేసుకుని ఇంటి దగ్గర వాటిని తిరిగి వినేందుకు ఈడయాస్పెప్లేయర్ ఉపయోగపడుతుంది. అడిగిన వెంటనే ప్లేయర్ అందించిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్విని శ్యామ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు కూడా కలెక్టర్‌ను అభినందించారు.

2047 వికసిత్ ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ప్రణాళిక

- సిద్ధం చేయాలని జిల్లా అధికారులకు కలెక్టర్ ఆదేశం

భీమవరం,మేజర్ స్యూస్: సోమవారం స్థానిక కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి 2047 నాటికి వికసిత్ ఆంధ్ర ప్రదేశ్" భవిష్య ప్రణాళిక సిద్ధం చేయడానికివివిధశాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ 2047కి అనుగుణంగా "2047 నాటికి వికసిత్ ఆంధ్రప్రదేశ్" కింద రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేస్తోందన్నారు.ఈ దిశగా ఆంధ్రప్రదేశ్ ఏటా 15% వృద్ధిని సాధించే లక్ష్యంతో రాష్ట్రానికి సంబంధించిన ముసాయిదా విజన్ డాక్యుమెంట్ ఖరారు దశలో ఉందన్నారు.

2024 అక్టోబరు 2న భారత ప్రధానమంత్రి ఈ పత్రాన్ని విడుదల చేస్తారని కలెక్టర్ తెలిపారు.వృద్ధి రేటులక్ష్యాలు సాధించడానికి జిల్లా,మండల స్థాయిలో ఆర్థిక,సామాజిక ప్రణాళికలు అవసరమన్నారు.ఈ సమావేశంలోజిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు,జిల్లా ప్రణాళిక అధికారిఎం.మోహన్‌రావు ,జిల్లాగ్రామవార్డు సచివాలయా ల అధికారి డా.కేసిహెచ్‌అప్పారావు ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సర్ధార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రోషన్

లింగపాలెం,మేజర్‌న్యూస్ :లింగ పాలెం గ్రామంలోబహుజన వీరుడు, మొదటి సామాజిక వేత్త గోల్కొం డను ఏలిన మహారాజు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమనికి ముఖ్య అతిథిగా భారీ ర్యాలీలో ఎమ్మెల్యే,స్థానిక నేతలతో కలిసి పాల్గొన్నారు.డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు రాష్ట్ర అధ్యక్షుడు అఖిల భారత గౌడ సంఘం, తదితరులు పాల్గొన్నారు.

నరసాపురంలో ఘనంగా ఫోటోగ్రఫీ డే

నరసాపురం,మేజర్న్యూస్ : జీవితంలో జరిగిపోయిన క్షణాలను వెనక్కు తీసుకురాలేమని కానీ కెమెరా మన తోడుంటే వాటిని బంధించి ఆ మధుర క్షణాలు ఆస్వాదించవచ్చని సీనియర్ ఫోటోగ్రాఫర్ కొమ్మోజు శివ సుబ్రహ్మణ్య శర్మ అన్నారు. సోమవారం అంతర్జా తీయ కెమెరా డే సందర్భంగా స్థానిక శివాలయం సెంటర్లో గల కెమెరా పితామహుడు డాగురె విగ్రహానికి యూనియన్ సభ్యులు పూలమానులు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సెల్ ఫోన్ల ప్రభావంతో కేవలం ఫోటోగ్రఫీ పై ఆధారపడి పని చేసే వాళ్లపై కొంత భారం పడిందని, సీనియర్ ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమం అనంతరం సీనియర్ ఫోటోగ్రాఫర్లను యూనియన్ సభ్యులు సత్కరించారు. ఈకార్యక్రమంలో నారాయణ,రామ్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బడేటి చంటికి 'బోఫ్' రాఖీ శుభాకాంక్షలు

ఏలూరు,మేజర్ న్యూస్ : బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (బోఫ్) జాతీయ ఆర్గనై జింగ్ సెక్రటరీ దేవరకొండ లలిత ఆధ్వర్యంలో ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి)ని కలిసి రాఖీపూర్ణిమ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి దుశ్శాలావాలతో సత్కరించి,రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో నాగమణి, భ్రమరాంబ, కుమారి,జ్యోతి, దేవరకొండ వెంకటేశ్వర్లు తదతరులు పాల్గొన్నారు.

'అద్దేపల్లి' దాతృత్వ సేవలు అభినందనీయం,ఆదర్శనీయం

– ఘనంగా ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు

పాలకొల్లు,మేజర్న్యూస్:స్వాతంత్ర సమరయోధులు, విద్యాదాత, నిస్వార్థ ప్రజాసేవకులుఅద్దేపల్లి సత్యనారాయణమూర్తి దాతృత్వసేవలు పాలకొల్లు చరిత్రలో స్ఫూర్తిదాయకమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడులుఅన్నారు.పాలకొల్లులో సోమవారం కోకోనట్ మర్చంట్ ప్రభుత్వ జూనియర్ మహిళాకళాశాల ప్రాంగణంలో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అద్దేపల్లి జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, అద్దేపల్లి చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించి, కేక్ ను మంత్రి కట్ చేశారు. సేవా కార్య క్రమంలో భాగంగా 97వ రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించగా పలువురు యువకులు రక్త దానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యా వ్యాప్తికి స్వాతంత్ర సమరయోధులు అద్దేపల్లి స్వంత ఆస్తిని ధార పోసిన మహోన్నత వ్యక్తిని మంత్రి కొనియాడారు. పాలకొల్లులో ఆనాడు ఇంటర్, డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు రైస్ మిల్లును సైతం అమ్మి అవసరమైన స్థలం సమకూర్చిన విద్య దాతగా వేలాది మందికి అద్దేపల్లి ఆనాడే విద్యను అందించారన్నారు. 2014లో ఎమ్మెల్యే గెలిచిన తర్వాత డాక్టరు బి.ఆర్ అంబేద్కర్ 125 జయంతి ఉత్సవాలను పాలకొల్లులో ఒక సంవత్సరం పాటు జరుపుకున్నామన్నారు. 2019 రెండవసారి ఎమ్మెల్యే అయిన తర్వాత విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 125 సంవత్సరాల జయంతి ఉత్సవాలు సంవత్సరం పాటు జరుపుకున్నామ న్నారు. 2024 ఎమ్మెల్యే అయిన తర్వాత శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి 125 జయంతి ఉత్సవాలను ఒక సంవత్సరం పాటు జరుపుకునుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.ఈమూడు కార్యక్రమాలు జరుపుకునుటపూర్వజన్మసుకృతంగా భావిస్తున్నాని మంత్రి తెలిపారు. ఆర్యవైశ్య ప్రముఖులను శాలువా, జ్ఞాపిక,గజమాలతో మంత్రి నిమ్మల రామా నాయుడు ఘనంగా సన్మానించారు.అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు బంగారు ఉషారాణి, కళాశాల ప్రిన్సిపాల్ బి.అప్పా రావు, వాసవి,రోటరీ క్లబ్సభ్యులు, మాజీ సభ్యులు, నాయకులు జీవి, పెచ్చేటి బాబు,మామిడిశెట్టి పెద్దిరాజు,ఉన్నమట్ల కబర్ధి,జక్కంపూడి కుమార్,కర్నేని రోజారమణి,కర్నేని గౌరునాయుడు, గొట్టుముక్కల సూర్య నారాయణ రాజు,అరిమిల్లిచిన్ని,మహమ్మద్జాని, చిట్టూరిసీతారామాం జనేయులు, పీతల శ్రీనివాస్, అద్దేపల్లి కుటుంబ సభ్యులు, బంధువులు ,అభిమానులు, కళాశాల పాలకవర్గం సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థినులు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు,పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకంపై కార్యచరణ ప్రక్రియ

ముదినేపల్లి,మేజర్న్యూస్ : ఉపాధిహామీ పథకంపై ప్రభుత్వం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ను ముదినేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో పిఆర్ డిఇఇ పి.సురేష్ బాబు ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు వీక్షించారు.రానున్న ఆర్థికసంవత్సరంలో గ్రామాల్లో మురుగు కాలువలు ఆధునీకరణ, సాగునీటి కాలువల ఆధునీకరణ, బిందుసేద్యం,పండ్ల, కూరగాయల తోటలు సాగు గృహనిర్మాణం తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం డిఇఇ పి.సురేష్ బాబు మరోసారి వీక్షించిన అంశాలపై రివ్యూ నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో పి.మల్లేశ్వరి, ఇఓ పిఆర్డి దూలం లక్ష్మీ నారాయణ,ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ నాగరాజు ,కార్యదర్శులు శ్రీనివాస రావు,గిరిజ,సంగమయ్య, ప్రభుకుమార్, రుక్మిణి,హైజమ, ఆర్డబ్ల్యుఎస్ ఇంచార్జ్ ఎఇ లీలాకృష్ణ, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరామూర్తి నేటి తరానికి ఆదర్శం - కౌరు పెద్దిరాజు

నర్సాపురం,మేజర్న్యూస్ : వలవల శ్రీరామ్మూర్తి జీవితం నేటి తరానికి ఆదర్శ ప్రాయమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు అన్నారు. సోమవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ కార్యకర్తలు శ్రీరామమూర్తి మృతికి సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న రోజుల్లో శ్రీరామ మూర్తి వామపక్ష భావజాలానికి ఆకర్షితులై తన ఉద్యోగానికి స్వచ్ఛంద విరమణ ప్రకటించి సిపిఎం పార్టీలో పూర్తి కాలం కార్యకర్తగా చేరారని తెలిపారు. ఆయన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగాను, నరసాపురం డివిజన్ కార్యదర్శి గాను సుదీర్ఘకాలం పని చేశారని అన్నారు.జిల్లాలో అనేక కార్మిక, కర్షక ఉద్యమాలకు నాయకత్వం వహించి పలు సమస్యలు పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. ఎన్ని కష్టాలు ఎదురొచ్చినా బెదిరిపోకుండా తుది శ్వాస విడిచే వరకు ఎర్రజెండా బాటలో నడిచిన శ్రీరామ్మూర్తి జీవితం అందరికీ ఆదర్శప్రాయమని పెద్దిరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జల్లి రామ్మోహన్ రావు,ఎడ్ల చిట్టిబాబు, తెలగంశెట్టి సత్యనారాయణ,పొన్నాడ రాము,పొగాకు నారాయణరావు,బూడిద జోగేశ్వరరావు, గుబ్బల నాగేశ్వరరావు, ఆదూరి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మౌమిత ఘటనపై సుప్రీం న్యాయమూర్తుల చేత విచారణకు డిమాండ్

ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక వైఎమ్హెచ్ఏ హాలు వద్ద నుండి మెయిన్ బజార్ మీదుగా పాత బస్టాండ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తులు ర్యాలీ నిర్వహించడం జరిగినది,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఎఫ్టియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు,ఏలూరు నగర ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు,నగర జాయింట్ సెక్రెటరీ ముంగం అప్పారావు మాట్లాడుతూ పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో జరిగిన జూనియర్ డాక్టర్ అత్యాచారం హత్యపై విచారణ జరిపించి మౌమిత్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పల్లిగంగరాజు,వీరభద్రం, నూకరాజు, అన్నవరం,పాతాళముఅప్పారావు,వలపుశ్రీనివాసరావు, లక్ష్మణరావు, ఈశ్వరరావు,రాజు,గోవిందు, పూడి రాజు తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి సీఐగా వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ

జీలుగుమిల్లి,మేజర్న్యూస్: జీలుగుమిల్లి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్గా బి.వెంకటే శ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.సాధారణ బదిలీలలో భాగంగా మచిలీపట్నం సిసిఎస్నుంచి ఇక్కడికి వచ్చినట్లు ఆయన తెలిపారు. సీఐకి జీలుగుమిల్లిఎస్ఐ వి చంద్రశేఖర్, సిబ్బంది స్వాగతం పలికారు.

మహిళ ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి

ఏలూరు,మేజర్న్యూస్:పై ఫోటోలోని మహిళ పేరు వనమాల భాగ్య లక్ష్మి, భర్త వాసు దేవరావు, పవర్ పేట,ఏలూరు అను ఈమె ఈనెల 17వ తేదీ మధ్యాహ్నం నుండి కనిపించడం లేదని ఏలూరు టూ టౌన్ సీఐ,ఎస్ఐ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటి నుండి వెళ్లిపోయి ఇప్పటి వరకు ఇంటికి తిరిగి రాలేదని,ఈమె మానసిక స్థితి గత పది సంవత్సరాలుగా సరిగా లేదని తెలిపారు.ఈమె వద్ద ఎటువంటి సెల్ఫోన్ లేదని ,ఈ విషయమై ఏలూరు టూ టౌన్ పిఎస్ నందు సిఆర్ నంబర్ 208/24, మహిళ మిస్సింగ్ కేసు నమోదు కాబడినదని వివరించారు.ఈమె ఆచూకీ తెలిసినవారు ఈ కింది నెంబర్లకు సమాచారం ఇవ్వగలరని ఇన్స్పెక్టర్ఆఫ్ పోలీస్, ఏలూరు టూ టౌన్ పిఎస్ 9440796606, ఎస్.ఐ ఆఫ్ పోలీస్, ఏలూరు టూ టౌన్ పిఎస్ 9492141586కు తెలపాలని వారు కోరారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్: కోల్కతాలో ట్రైనీ జూనియర్ డాక్టర్పై లైంగిక దాడి, హత్యఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూస్థానిక క్లస్టర్ ఆసుపత్రి వైద్యాధికారులు ధర్నా నిర్వహించారు.ఈసందర్భంగాఆసుపత్రి సూపర్డెంట్ వసుంధర మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయమూర్తితోసమగ్ర విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినప్పటికీ బాలికలకు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలు కఠినంగా చేయాలని మహిళలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈధర్నాలో వైద్యులు జనార్ధనరావు, హేమంత్, చిల్డ్రన్ స్పెషలిస్ట్ నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే నాయకర్

నరసాపురం రూరల్,మేజర్న్యూస్:మండలంలోని కొప్పరు గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం పలు అభివృద్ధి పనులకుఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ భూమి పూజ చేశారు. జలజీవన్ మిషన్ నిధుల కింద మంజూరైన 8పనులకుఅంచనాలు 86.10లక్షలు, సంబంధించిన మైక్రో ఫిల్టర్ నిర్మాణమునకు శంకుస్థాపన చేసారు.శెట్బలిజ పాలెంలో 235 మీటర్ల పైప్లైన్ నిర్మాణం, కొత్త పల్లిలో 335 మీటర్ల ,పాత పల్లిలో 180 మీటర్ల, బద్ద వారి పేటలో 160 మీటర్ల, పెద్ద పేటలో 750 మీ,గూడెంలో 750 మీ, కొప్పరు మెయిన్ గ్రామ పంచాయతీలో 1200 మీటర్ల,ఎంజి పాలెంలో 300 మీటర్ల పైపులై నిర్మాణం చేయు పనులకు పూజ చేశారు.అక్టోబర్ రెండవ తేదీలోపు పూర్తిచేసి కొప్పర్రు గ్రామపంచాయతీ ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలని ఆర్డబ్ల్యూఎస్శాఖ అధికారులను ఆదేశించారు.

గ్రామంలో పలుచోట్ల నూతనంగా రూ.36లక్షల రూపాయలతో సిసిరోడ్డు పనులకు శంఖుస్థాపనులు చేసారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.డిఈ ఆర్డబ్ల్యూఎస్ శ్రీశ్రీనివాస్ ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది గ్రామ సర్పంచ్ నల్లి వరలక్ష్మి, ఎంపీటీసీ పత్తి లక్ష్మి సంపూర్ణ, వలవల నాని,నిప్పులేటి తారక రామారావు, బందెల రవీంద్ర, వట్టిప్రోలుసతీష్,పోలిశెట్టిశ్రీనివాస్,అందే కవి కుమార్,రావూరి సురేష్ కుమార్, పిప్పళ్ళ సత్యశ్రీ,పోలిశెట్టి గణేశ్వరరావు, ముక్కు బాబు రావు, పోలిశెట్టి బులిసత్యం,ఇంటి మురళి తదితరులు పాల్గొన్నారు.

23న నరసాపురంలో ఉద్యోగ దిక్సూచి

- నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్

భీమవరం,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ కెరీర్ సర్వీస్ ఆధ్వర్యంలో నరసాపురం వై.న్ డిగ్రీ కాలేజీ నందు ఈ నెల 23న ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో అమర రాజా గ్రూప్, షిరిడి సాయి సాఫ్ట్ వేర్ కన్సల్టెన్సీ, జగదీష్ మెరైన్, సంధ్యమెరైన్, సూర్యామిత్ర ఎగ్జిమ్ ప్రైవేట్ లిమిటెడ్, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ముత్తూట్ ఫైనాన్స్, హెటిరో ఫార్మా, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, బ్లూ స్టార్ మొదలైన ప్రముఖ కంపెనీలతో పాటు మరికొన్ని ఇతర కంపెనీలలో జూనియర్ సాఫ్ట్ వేర్ డెవలపర్, టెస్టింగ్ డెవలపర్, ఫిట్టర్, ఎలక్ట్రిషియన్, సూపర్వైజర్, ఫార్మా అసిస్టెంట్, మెషిన్ ఆపరేటర్, లోన్ ఆఫీసర్, తదితర సుమారు 450 పైగా ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగు తుందన్నారు.దరఖాస్తు చేసుకొనుటకు 18నుండి35 సంవత్సరాల వయస్సు మధ్య కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు అర్హులని, కంపెనీల నిబంధనలను అనుసరించి ఎంపిక చేస్తారని, నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ లింకు https//tinyurl.com/ Place ment-cell-WG ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునిఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు. ఇతర వివరములకు నాగేంద్ర – 95020 24765, ప్రసన్న – 7013896277,రాధిక – 9441841622 నెంబర్ల నందు సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

– సెయింట్ థెరెసాలో 35వ స్నాతకోత్సవ వేడుకలు

ఏలూరు,మేజర్న్యూస్: నేటి యువత తమంత తాముగా స్వయం ఉపాధి అవకాశాలపై దృష్టి పెడుతూ ఉద్యోగ అవకాశాలు కల్పించు కోవాలని, ఉపాధికై ఇతరులపై ఆధారపడకుండా ఉండాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి వై.శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. స్థానిక సెయింట్ థెరెసా స్వయం ప్రతిపత్తి మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన 35వ స్నాతకోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగాపాల్గొని ప్రసంగించారు. కళాశాలలో నేర్చుకున్న విలువలను పాటిస్తూ యువత కొత్త ఆలోచనలతో స్వయం ఉపాధి దిశగా పయనించాలని ఆయన సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ మాట్లాడుతూ విద్యార్థినులు ఈ మూడు సంవత్సరాల కాలంలో కళాశాలలో తాము పెంపొందించుకున్న విలువలను, నేర్చుకున్న వివిధ రకాలైన అంశాలను ఆసరాగా చేసుకునే జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.తమ కళాశాలకు చెందిన ఎన్సిసీ క్యాడెట్ తల సైనిక్ క్యాంపులో పాల్గొన్నదని తెలియచేశారు. ఈసందర్భంగా అనేక రంగాలలో ప్రతిభా వంతులైన, వివిధ విభాగాలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ఉపకులపతి వై.శ్రీనివాసరావు బంగారు, వెండి పతకాలను ప్రదానం చేశారు.కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మదర్స్ ఎర్నెస్టిన్ ఫెర్నాన్డేస్, ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ, వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ మరియా క్రిస్టియా, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సిస్టర్ సుశీల, ఇంటర్మీడియట్ వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ ఫాతిమా దిగాల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు విఎస్ఎస్ భూములపై హక్కు కల్పించాలి

ఏలూరు,మేజర్న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 28 సంవత్సరాల క్రితం రాష్ట్రంలో అడవి బంజర్లు కోసం పేద ప్రజలు ఉద్యమాలుచేయనవసరంలేదని,సాగు చేసుకోవాలని పిలుపునిచ్చారని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బండి వెంకటేశ్వరరావు కుంచే వసంతరావు జిల్లా నాయకులు బోడ వజ్రం తెలిపారు.

ఏలూరు జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సుమారు 260 కు పైబడి వన సంరక్షణ సమితులను ఫారెస్ట్ శాఖ వారు ఏర్పాటు చేసి పేద ప్రజలకు విఎస్ఎస్లలో భాగస్వామ్యం కల్పించారని వారు తెలిపారు.

గత 28 ఏళ్లుగా వనసంరక్షణ సమితిలలో బంజర భూముల అభివృద్ధికి పాటుపడుతున్న పేద ప్రజలకువిఎస్ఎస్భూములపై హక్కు కల్పించుటకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

1996లో చింతలపూడి మండలం నామవరంలో వన చంద్రోదయం పేరిట సిపిఐ సిపిఎం రాష్ట్ర కార్య దర్శులతో ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వి ఎస్ ఎస్ సభ్యులకు వి ఎస్ఎస్లకు కేటాయించిన భూములు పై హక్కు కల్పించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఫోటోగ్రఫీ ద్వారా గుర్తింపు,ఉపాధి కల్పన

భీమడోలు,మేజర్న్యూస్ : ఫోటోగ్రఫీ ద్వారాసమాజంలో ఫోటోగ్రాఫర్లకు గుర్తింపు, ఉపాధి కల్పన కలుగుతున్నాయని భీమడోలు సర్కిల్ ఏరియా ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు పిల్లి బ్రహ్మ రావు అన్నారు. సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఛాయాచిత్ర దినోత్సవం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు భీమడోలు సంత పేటలో గల ఫోటోగ్రాఫర్ల సృష్టికర్త డాగ్యురే విగ్రహానికి పూల మాలలు వేసి సత్కరించారు. ఆయనతో పాటు ఫోటోగ్రఫీ అభివృద్ధికి సహకరించిన ఇతరుల సేవలను కొనియాడారు. వారికి నివాళులు సమర్పించారు. వారి జ్ఞాపకార్థం కొన్ని సేవా కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలోసంఘ అధ్యక్షులు డిశ్రీరామ్, కార్యవర్గ సభ్యులు డి డేవిడ్, ఎ.రంగారావు, పి రామ్మూర్తి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం పనులతో అదనపు ఆదాయం

భీమడోలు,మేజర్న్యూస్ : ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణతో పాటు,వనరులను కాపాడటం, గ్రామపంచాయతీలకు అదనపు ఆదాయ వనరులుగా మారతాయని సూరప్పగూడెం గ్రామ సర్పంచ్ వెజ్జు బాలాజీ నాయుడు అన్నారు. పథకంలో భాగంగా సోమవారం గ్రామంలోని పంట బోదెలు,కాలువ గట్ల వెంబడివారి పరిరక్షణ కోసం గట్లపై 200 వరకు కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈసందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి ముత్తయ్య మాట్లాడుతూ, ఎవెన్యూ ప్లాంటేషన్ కింద ప్రస్తుతం నాటిన కొబ్బరి మొక్కల రక్షణ, ఎదుగుదల, వాటి పరిరక్షణ ఇతర కార్యక్రమాల గురించి అవసరమైన నిధులు ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు అవుతాయని తెలియజేశారు.కార్యక్రమంలో గ్రామపం చాయతీ పాలకవర్గ సభ్యులు, పలువురు ప్రముఖులుతో పాటు ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు కె.రాజు,సిబ్బంది పాల్గొన్నారు.

23న జరిగే గ్రామ సభలను వినియోగించుకోవాలి

భీమడోలు,మేజర్న్యూస్:ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు, ఉంగుటూరు శాసనసభ్యులు పి.ధర్మరాజు సూచనల మేరకు ఈనెల 23వ తేదీన నిర్వహించవలసిన గ్రామసభల సేవలను వినియోగించుకోవాలని భీమడోలు ఎం.పి.డి.ఓ.పద్మావతి దేవి కోరారు. ఈ మేరకు భీమడోలు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ, పంచాయతీల వారీగా నిర్వహించే గ్రామ సభల్లో గ్రామస్థాయిలో గుర్తించిన సమస్యలు, వివిధ కారణాలవల్ల నిలిచిపోయిన పనుల వివరాలు తెలియజేయాలని కోరారు. వీటి కోసం ఒక్కొక్క నియోజ కవర్గానికి 20 కోట్ల రూపాయల వరకు ప్రభుత్వం మంజూరు చేస్తుందని చెప్పారు. అంతకుముందు భీమడోలు మండల పరిషత్ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్పంచులకు పంచా యతీ పాలనపై చేసిన మూడు రోజుల పునఃశ్చరణ శిక్షణా తరగతులను ఎంపిడిఓ ప్రారంభించారు.శిక్షణా తరగతులలో తొలి రోజైన సోమవారం శిక్షణ ఉద్దేశ్యాలు,గ్రామ పంచాయతీల విధులు, బాధ్యతలు, వివిధ జీవోల అమలు, పారిశుధ్య పరిరక్షణ చర్యలు వివరించారు. శిక్షణా తరగతులకు కోర్సు డైరెక్టర్గా ఎంపిడిఓ పద్మావతి దేవి, కోర్సు ఉప డైరెక్టర్గా పంచాయతీ విస్తరణఅధికారి సుందరి,కోర్సు సహాయ డైరెక్టర్లుగా సూరప్పగూడెం గ్రామపం చాయతీ కార్యదర్శి ముత్తయ్య, అంబరుపేట పంచాయతీ కార్యదర్శి వెంకట్రావు, నారాయణపురం గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు చేబ్రోలు గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ కుమార్ వ్యవహరించారు.